# టీటీ ఆలిండియా టాప్ ర్యాంకర్‌గా పరిటాల జ్వలిత్

- సబ్ జూనియర్ కేటగిరిలో నెంబరు వన్ స్థానం
- పలువురి అభినందనలు

5




కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 29 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పామాయిల్ తోటలో పాలనాధికారి

- రైతులు, అధికారులతో కలెక్టర్ తోటల పరిశీలన
- లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి...
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట మిగతా 2లో..





# అప్రమత్తంగా ఉందాం... క్యాన్సర్‌ను ఓడిద్దాం....

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.బీఎస్ రావు పిలుపు
- ఖమ్మంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సక్సెస్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బాధితులు
- క్యాన్సర్ అంతం.. మన పంతం కావాలని వైద్యుల సూచన
- స్క్రీనింగ్ క్యాంపు కు హాజరైన యశోద ఆస్పత్రి అంకాలజిస్టులు

3





# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం విద్యార్థులు

3

# గొప్పలు చెప్పారు... ప్రజలకు తిప్పలు తెచ్చారు

- కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేత కమల్ రాజు ఎద్దేవా
- ప్రజలకు మాయలు చెప్పి అంధకారంలో నెట్టారు
- ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్నారు

4



# అప్రమత్తంగా ఉందాం... క్యాన్సర్‌ను ఓడిద్దాం....

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.బీఎస్ రావు పిలుపు
- ఖమ్మంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సక్సెస్
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బాధితులు
- క్యాన్సర్ అంతం.. మన పంతం కావాలని వైద్యుల సూచన
- స్క్రీనింగ్ క్యాంపు కు హాజరైన యశోద ఆస్పత్రి అంకాలజిస్టులు





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

అప్రమత్తంగా ఉందాం మహమ్మారి క్యాన్సర్‌ను జయిద్దాం...ప్రపంచ మానవాళికి పెను ప్రమాదంగా మారిన క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరం మన వంతుగా కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు,హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రవంతి రెడ్డి, యశోద హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మహేష్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రోగులు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు, డాక్టర్ ప్రవంతి రెడ్డి, డాక్టర్ మహేష్ మాట్లాడుతూ... క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. అందుకే ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే ప్రమాదం నుంచి రోగిని కాపాడవచ్చు అని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు, తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



కెరటం న్యూస్ ఛానల్, పత్రిక క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి గల్లా శ్రీరామ్, లయన్ సభ్యులు.. కె మల్లికార్జునరావు, కె విశ్వేశ్వరరావు, ఎం దుర్గా నాగేశ్వరరావు, జి జనార్దన్ రావు, కే కృష్ణమూర్తి, వి వెంకయ్య, డాక్టర్ డి పి సి రావు, యశోద హాస్పిటల్స్ స్టాఫ్ చంద్రశేఖర్, డా. సోని, మేనేజర్ శేఖర్, స్టాఫ్ నర్సస్, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్, యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా క్యాంపు...**

ఒకే ఫిబ్రవరి 4 వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రస్తుతం క్యాన్సర్ వారోత్సవాలు జరుగుతుండగా ఖమ్మంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బోలికొండ శ్రీనివాసరావు మీడియా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ బాధితులు క్యాన్సర్ అనుమానితులు ఈ క్యాంపులో పాల్గొని వైద్యుల సూచనలు సలహాలు తీసుకున్నారని డా.బొలికొండ శ్రీనివాస రావు తెలిపారు. నానాటికి మానవాళికి ప్రమాదకరంగా మారుతున్న క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోనే ప్రారంభ దశలోనే క్యాన్సర్ ను గుర్తించి బాధితులకు ఇబ్బంది లేకుండా ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. లయన్స్ క్లబ్ ఖమ్మం మరియు యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో, ఖమ్మం ఐఎంఏ హాల్ లో మంగళవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపు కు సుమారు 75 మంది క్యాన్సర్ బాధితులకు ఉచిత రక్త పరీక్షలు, క్లినికల్ స్క్రీనింగ్, 12 మంది మహిళలకు సర్వైకల్ ప్యాప్ స్మెయర్ పరీక్షలు, చేయడం జరిగినది. ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకున్నారు.

## రండి.. రారండి

- మంత్రి పొంగులేటిని కలిసిన నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు
- ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే ప్రమాణస్వీకరానికి ఆహ్వానం
- నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి పిలుపు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఏకగ్రీవంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎంపీ రఘురాం రెడ్డి నీ హైదరాబాదు లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలో నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు ,ఎంపి రఘు రామ్ రెడ్డి లు హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మంలో నివాసం ఉంటున్న ప్రతి నాయి బ్రాహ్మణుడు,నగర కమిటీ ప్రమాణస్వీకారాన్ని ప్రతిష్టాత్మక తీసుకొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో నగర కమిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం విద్యార్థులు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఈనెల 30వ తేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో నిర్వహించే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థులను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అభినంది చారు. నిన్న ఖమ్మం ఖమ్మం మున్సిపల్ కమిషనరేట్ నందు కమిషనర్ అభిషేక్ అగస్త్య జాతీయస్థాయి క్రీడాకారులను అభినందిస్తూ ఖమ్మం జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొన టానికి వెళ్తున్న క్రీడాకారులను అభినందిస్తూ వారు మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి పరిటాల జ్వలిత్ పిట్టల మోహిత్ కృష్ణ షేక్ ఫజల్, గౌరిశెట్టి చార్విక్, మహమ్మద్ అనస్, ఇలాప్రోలు తరుణ్, ఇలాప్రోలు హరి, కోటగిరి హితేష్, అనుమోలు శ్రేయన్, అనేం ఉజ్వల్, పర్స వన్సిక, గద్దల సిరి, బొంతు సాయి శివాని లు ఎంపిక అవ్వడం పట్ల జిల్లా క్రీడా అధికారి తుంబురి సునీల్ కుమార్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు పోటీల్లో పాల్గొని జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని సునీల్ రెడ్డి కోరారు జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ మాట్లాడుతూ జిల్లాలో టేబుల్ టెన్నిస్ ఒక మంచి విజయాలతో ముందుకు దూసుకుపోతుందని ఈమధ్య జరిగిన సీఎం ట్రోఫీ నందు ఖమ్మం బాలురు మరియు బాలికలు కాస్య పతకాలు సాధించారని జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరిన్ని విజయాలు సాధించాలని కోరారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొండా శ్రీధర్ రావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ ఎం జి వి ప్రవీణ్, జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అసోసియేషన్ సభ్యులు పరిటాల చలపతిరావు, షేక్ మజార్ , పర్స పవన్, పిట్టల కామేశ్వరి, అనుమోలు శృతి, గౌరిశెట్టి భవ్య, ఎండి ఫోజియా మొయిజ్, అనేం రాజేష్, గద్దల రామారావు, కోచ్ సాంబమూర్తిని అభినందించారు.




## మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా సట్టు వెంకటేశ్వర్లు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీలో డైరెక్టర్ గా చింతకాని మండలం బొప్పారం గ్రామానికి గ్రామానికి చెందిన సట్టు వెంకటేశ్వర్లుని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కకి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినికి, ఆత్మ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనను నమ్మి బాధ్యతగా ఇచ్చినందుకు నమ్మకంగా బాధ్యత నెరవేరుస్తానని తెలిపారు.

## కోలాహలంగా ఫోటోగ్రఫీ ఎన్నికలు






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికల్లో మరగాని వెంకట్ ప్యానల్ 254 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగా అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటారని నా ప్యానల్ విజయం కి తోడ్పాటు అందించిన ఫోటోగ్రఫీ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫోటోగ్రఫీ సంబంధించి ఫోటో భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అదేవిధంగా ప్రతి ఒక్కరు అన్నదమ్ముల కలిసి ఉండాలని తెలియజేశారు. ఎన్నికల అనేవి ఒక్క రోజుకే పరిమితమని మనందరం ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు దేవర, కమటం రఘు, సిఎంసి శ్రీనివాస్, లాస్య అంజి, అరుణ్, ఎస్ కే బాబా, మేఘన శ్రీనివాస్, మల్లెల వీరన్న, అన్ని మండలాల పిఎస్టీలు మరియు ఫోటోగ్రఫీ శాశ్విత సభ్యులు పాల్గొన్నారు.

## యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- **ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు డిమాండ్**



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

యుపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు డిమాండ్ చేశారు. మండల పరిధి మరాయిగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి పూనెం రమేష్ ఆధ్వర్యంలో యుపిఎస్ జివో ప్రతులను దగ్ధం చేసి యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహిఒచారు. ఈ సందర్భంగా కల్లూరి జయబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులపై బలవంతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సిపిఎస్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగస్తులకు తీవ్రమైన అన్యాయానికి గురి చేశాయని , మళ్లి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు బలవంతంగా వర్తింపజేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. తక్షణమే ఆ ఉత్తర్వులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలుపుదల చేయాలని ఇప్పుడు సిపిఎస్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగస్తులు అందరిని ఓపిఎస్ ఉద్యోగస్తులుగా పరిగణించుటకు ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కోశాధికారి సోయం హనుమంత రావు, సోడి రాంబాబు,సోడి సత్యప్రసాద్ , పూసం హిందు లత,బి. కాంతారావు, గొర్రె రామకృష్ణ, వర్ష సీతయ్య, పెనుబల్లి రమేష్, అపక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలు చెప్పారు... ప్రజలకు తిప్పలు తెచ్చారు

- **కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేత కమల్ రాజు ఎద్దేవా**
- **ప్రజలకు మాయలు చెప్పి అంధకారంలో నెట్టారు**
- **ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్నారు**



**బోనకల్లు, కెరటం న్యూస్ ప్రతినిధి**

కాంగ్రెస్ నాయకులు ప్రజలకు గొప్పలు చెప్పి ప్రజలకు తిప్పలు తెచ్చారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.... ఈ రాష్ట్రంలో ప్రజలకు రంగుల ప్రపంచాన్ని చూపిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీల అమలు చేస్తామని చెప్పి దేవుని సాక్షిగా బాండు రాసి ప్రమాణం చేసి ప్రచారం చేశాడన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు 6 గ్యారంటీల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా అందజేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనిజర్ల మండలంలో గ్రామ సభల్లో మాట్లాడటం అవివేకమన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో 2021లో ఆయన చేతుల మీదే గానే ఐదు మండలాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడడంలో ఆయనకే సరిపోతుందని వివరించారు. నియోజకవర్గంలో 131 గ్రామపంచాయతీలతోపాటు మధిర మున్సిపాలిటీలో 22 వార్డులు ఉన్నాయన్నారు. కానీ కేవలం ఐదు చిన్న గ్రామపంచాయతీలను సంక్షేమ పథకాలను అందించడం కోసం ఎంపిక చేసుకోవడం ఈ ప్రభుత్వా చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఇంకా 126 గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను అందించవలసి ఉందన్నారు. వారు ఇచ్చిన హామీలు ఐదు గ్రామాలకు ఇవ్వడానికి ఏడాదిన్నర కాలం పట్టిందని మరో 129 గ్రామాలకు ఎన్ని సంవత్సరాల్లో ఇస్తారో వారికే తెలియాలని ఎద్దేవ చేశారు. ఈ నియోజకవర్గంలో ఐదు మండలాలలో కెసిఆర్ ప్రభుత్వంలో 79 వేల మందికి ఒకేసారి రైతుబంధు వారి ఖాతాల్లో జమ చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ ఐదు మండలాల్లో కేవలం 4175 మంది రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించారన్నా రు. ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వెలువుల్లా పథకాలు వస్తాయని చెప్పి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ప్రజలను మరోసారి మోసం చేశారన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం తన సొంత నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అందజేత కార్యక్రమంలో ప్రజలకు కనిపించకుండా పక్క నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం దారుణం అన్నారు.

నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉన్నది నిజమో... కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటల్లో అంతే నిజం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ప్రజలు నిలదీస్తుంటే ప్రతిపక్ష పార్టీపై నిందల మోపుతూ కాలం గడుపుతు న్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేదాకా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండ ల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధుర మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కొనకంచి నాగరాజు, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పారా ప్రసాద్, తన్నీరు పుల్లారావు, కంచర్ల బాబు, రాజారావు, జెడి మూర్తి పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో యాదవులకు స్థానం కల్పించాలి

- **కూరాకుల నాగభూషణం యాదవ్..**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర జనాభాలో 19 శాతంగా ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్,జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలో మధురానగర్ లో గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాదవ్ మహాసభ జిల్లా సదస్సుకు అధిక సంఖ్యలో యాదవులందరూ హాజరై నూతన కమిటీని ఎన్నుకోవటం తో పాటు యాదవుల సమగ్ర అభివృద్ధికై కొన్ని తీర్మానాలను ఆమోదించారు. గత ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా గొర్రెల సొసైటీకి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం కేటాయించడాన్ని విరమించుకొని జిల్లా సొసైటీకే అట్టి భూమిని కొనసాగించాలని తెలిపారు. ఖమ్మం పట్టణంలో,చుట్టుపక్కల గ్రామాలలో సుమారు 35 శాతానికి పైబడి ఉన్న యాదవులకు సుడా చైర్మన్ పదవిని కేటాయించాలని,గత ప్రభుత్వంలో ఇచ్చిన గొర్రెల పంపిణీ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నగదు బదిలీగా మార్చి ప్రతి యాదవుడికి 2 లక్షల రూపాయలు నగదును ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 50% సబ్సిడీ లోన్ యాదవులందరికి ఇచ్చే విధంగా బ్యాంకర్లు సహకరించే విధంగా జీవో జారీ చేయాలని ఖమ్మం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేశారు. పై తీర్మానాల అమలు కోసం ఫిబ్రవరి మాసంలో తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయి వరకు వెళ్లి యాదవులను ఐక్యం చేసి విడతల వారీగా ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి నాతోపాటు జిల్లా బాడీని ఎన్నుకొని సమావేశాన్ని జయప్రదం చేసిన యాదవులందరకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లాకార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చిత్తారు ఇందుమతి యాదవ్, జిల్లా గౌరవాధ్యక్షులు బట్టు షరాబంద్ యాదవ్, జిల్లా కన్వీనర్ కోడి లింగయ్య యాదవ్, జిల్లా కోశాధికారి కొప్పుల నరసింహారావు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి రాసాల మోహన్ రావు యాదవ్, జిల్లా యువజన నాయకుల మద్దబోయిన భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీ ఆలిండియా టాప్ ర్యాంకర్‌గా పరిటాల జ్వలిత్

- సబ్ జూనియర్ కేటగిరిలో నెంబరు వన్ స్థానం
- పలువురి అభినందనలు






**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధ్యప్రదేశ్ ఇండోర్‌లో జరగబోతున్న జాతీయ సబ్ జూనియర్, క్యాడేట్స్ నేషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ ర్యాంకులను టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మంగళవారం విడుదల చేసింది విడుదల చేసిన ర్యాంకులలో ఖమ్మం పట్టణానికి చెందిన పరిటాల జ్వలిత్ ఇండియన్ ర్యాంక్ 1గా నిలిచాడు. ఇండియన్ మొదటి ర్యాంకు సాధించిన పరిటాల జ్వలిత్‌ను జిల్లా యువజనల క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి అభినందించారు. భారతదేశ 1 ర్యాంకు సాధించడం ఖమ్మం పట్నానికే గొప్ప విజయంగా భావించవచ్చునని ఈ ఘనత సాధించిన పరిటాల జ్వలిత్ కోచ్ మూర్తి లను జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి అభినందించారు అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ అభినందిస్తూ భారతదేశంలోని ఖమ్మం టేబుల్ టెన్నిస్ కు గుర్తింపు తీసుకురావడంలో అసోసియేషన్ ముందడుగులో ఉందని దీనిని సాధించడంలో కోచ్ సాంబమూర్తి ప్రతిభను అభినందించడానికి మాటలు రావటం లేదని ఇలాంటి ర్యాంక్ ని సాధించిన పరిటాల జ్వలిత్ వారి తండ్రి పరిటాల చలపతిరావు తల్లి లక్ష్మీలను జిల్లా అధ్యక్షులు అభినందించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడలో ఖమ్మం టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు సాధిస్తున్న విజయా లను క్రీడాకారులుగా తాము మెంతోగర్వపడుతు న్నామని ఇటువంటి క్రీడాకారులు తయారుచేసిన కోచ్ మూర్తిని అభినందించారు. జ్వలిత్ విజయం పట్ల జిల్లా క్రీడా సంఘాలు ఒలంపిక అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పుట్ట శంకరయ్య కృష్ణఫర్ బాబులు అభినందించారు. ఖమ్మం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ ఉపాధ్యక్షులు శ్రీ కొండా శ్రీధర్ గారు డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ అనుములు శృతి, న్యూ రిడ్జి స్కూల్ చైర్మన్ కాపురి రాజశేఖర్ కాపురి పద్మావతిలు జాయింట్ సెక్రటరీలు జోజి చాకో అనేం రాజేష్, కోటగిరి ప్రవీణ్, ఇలాప్రోలు లాలయ్య పర్సా పవన్, షేక్ మజర్ గద్దల రామారావు పిట్టల కామేశ్వరి, గౌరిశెట్టి భవ్య, రెడ్డి సాయి శివ, ఫోజియా మొయిజ్, జిల్లా కోచ్ లు పరిటాల జ్వలిత్ అభినందించారు

# తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో బి రాహుల్

- గిరిజన విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పి ఓ విజ్ఞప్తి





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను భద్రాచలం ఐ టి డి ఏ, పి ఓ బి. రాహుల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మతో కలిసి మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భం గా పి ఓ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు ఉంటే వాటిని సంఘ ప్రతినిధులు నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిస్కారం చేసుకోవాలని అన్నారు. గిరిజన విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు అంకిత భావం తో పనిచేయాలని 10 వ తరగతి పరీక్షలకు వ్యవధి తక్కువగా ఉన్నందున సబ్జెక్టు ఉపాధ్యాయులు ఎటువంటి సెలవులు తీసుకోకుండా విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణత ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి మణెమ్మ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం గిరిజన సంక్షేమ శాఖ మాతృ సంఘం గా ఉన్నదని కావున ఉపాధ్యాయులు కష్ట పడి విద్యార్థినీ విద్యార్థులను ప్రయోజకులు గా తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ సి ఎం ఓ తెల్లం రమణయ్య సంఘ జిల్లా అధ్యక్షులు కారం శర్వేస్ దొర, గౌరవ అధ్యక్షులు జి.నాగేశ్వర్‌రావు, సంఘ సభ్యులు అపకా ధర్మరాజు, కారం ధర్మయ్య, శ్యామల ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు గోవింద్, సున్నం బాబురావు మహిళా ఉపాధ్యాయులు , పాల్గొన్నారు.

# తెలంగాణా గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ప్రకృతి పై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు తెలంగాణ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యం లో దుమ్ముగూడెం కేజీబీవీ పాఠశాలలో మంగళవారం నేచర్ కాంప్ ప్రారింభించారు. ఈ క్యాంప్ ప్రారంభసభలో జిల్లా సైన్సు అధికారి చలపతి రావు మాట్లడుతూ ఈ క్యాంపు మూడు రోజులు కొనసాగుతుందని ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థినిలను క్షేత్ర పర్యటనకు తీసుక వెళ్ళి నేల భూసారం ,మొక్కల పెంపకం , పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మండల విద్యాధికారి సున్నం సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ శిబిరం వలన స్వీయ అభ్యసనం ద్వారా పృకృతి గురించి తెలుసుకొంటారని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థినిలకు గ్రీన్ కార్ప్ కిట్స్ అందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి పర్యావరనా న్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు .అనంతరం దుమ్ముగూడెం అటవి శాఖ కార్యాలయంలో గల నర్సరీని సందర్శించారు. కార్యక్రమం లో గ్రీన్ కార్ప్ కోఆర్డినేటర్ రాజశేఖర్ ,దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .వి .రామారావు , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శోభారాణి ,గైడ్ టీచర్స్ సురేష్ బాబు ,ఎ .జె .ప్రభాకర్ ,బి .శ్రీనివాస్ ,టి .శ్రీనివాస్ ,డి .సుజాత ,ఎస్ .దుర్గ లు పాల్గొన్నారు.

# కొరిపల్లి శ్రీనివాస్‌కు "డాక్టరేట్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**




హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సోమవారం సాయంత్రం డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ వారి ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం, పాతలింగాల గ్రామానికి చెందిన కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మల 13వ సంతానంగా జన్మించారు. చదువుల నిమిత్తం ఖమ్మం వెళ్లి స్థిరపడి, జహీర్ పుర గుట్టలబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కొరిపల్లి శ్రీనివాస్ కు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు. రెండవ సంతానం కూతురు వేద సంహిత ఐదు సంవత్సరాల క్రితం మరణించినారు. ప్రేమగా పెంచుకున్న కూతురు చనిపోవడంతో ఆమె పేరు మీద సహాయం చేయాలని "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ఏర్పాటుచేసి ఆ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు గాను గుర్తింపునిచ్చి "న్యూలైఫ్ థియలాజికల్ యూనివర్సిటీ" నుండి "యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్" ద్వారా కొరిపల్లి శ్రీనివాస్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసినారు. డాక్టరేట్ ప్రధానం చేసిన బిషప్ పాలంగి జోసెఫ్ వారికి శ్రీనివాస్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టరేట్ ప్రధానంతో మరింత సేవలు చేయుటకు బాధ్యతను పెంచిందన్నారు. కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేద సంహిత (కెవివివి) మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి జ్ఞాపకార్థంగా సేవ చేయటం, తద్వారా మంచి గుర్తింపురావడం చాలా అదృష్టంగా భావిస్తు న్నానన్నారు.

# యూనియన్ డైరీ ఆవిష్కరణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం హెచ్1 ఐ ఎన్ టి యు సి యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ గారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని విధుల పట్ల ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేసే జిల్లాకు మరియు రాష్ట్రానికి దేశంలో మంచి పేరు తీసుకురావాలి ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా ఇమినైజేషన్ అధికారి చందు నాయక్, జిల్లా మలేరియా అధికారి వెంకటరమణ , జిల్లా పాలన అధికారి మోతియా నాయక్ , డాక్టర్ బాబు రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుదర్శన్ గారు, రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు వి కృష్ణా రావు గారు సెక్రటరీ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నిర్మలా జ్యోతి ,ట్రెజరర్ శివ, సభ్యులు జ్యోతిరత్న, జానకి, రాజ్యలక్ష్మి కృష్ణవేణి రామకృష్ణ, గీత, రాజేశ్వరి, సుజాత, రేణుక, రాజమ్మ, బషీర్ పాల్గొన్నారు.